తెలుగు దినపత్రిక

https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

పేజీలు: 8 | వెల: 3 | సంపుటి:3 | సంచిక: 140

సోమవారం అక్టోబర్ 20, 2025

॥ ఎడిటర్: దయాకర్ రెడ్డి ॥


పాఠకులు, ప్రకటనకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులకు,
అక్షర గళం కుటుంబ సభ్యులకు

**దీపావళి శుభాకాంక్షలు**

దీపావళి పర్వదినం సందర్భంగా సోమవారం కార్యాలయానికి సెలవు. మంగళవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం బుధవారం.

\- ఎడిటర్







## యాదవ సోదరులు నమ్మకానికి మారుపేరు

### సదర్ సమ్మేళనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 19(అక్షర గళం): యాదవ సోదరులు నమ్మకానికి మారుపేరు... తెలం గాణ ఏర్పాటులో, అభివృద్ధిలో యాదవుల పాత్ర ఎంతో ఉంది. మా ప్రభుత్వం ఏర్పడిన తరువాత సదర్ ఉత్స వాన్ని రాష్ట్ర ఉత్సవంగా ప్రకటించి నిధులు అందిస్తు న్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సంక్షేమం లోనూ రాజ కీయాల్లోనూ యాదవులకు సముచిత స్థానం కల్పిస్తాం. కొన్నిసార్లు ఆలస్యమైనా సరే.. అవకాశాలు కల్పించి సముచిత గౌరవం అందిస్తాం. మీకు ఏ సమస్య ఉన్నా.. ప్రభుత్వం వద్దకు రండి.. మీ సమస్యలను పరిష్కరించే బాధ్యత నాది. హైదరాబాద్ అభివృద్ధిలో యాదవ సోదరుల సహకారం ఎంతో అవసరం. మీ సహ కారం ఎప్పుడూ ఇలాగే ఉండాలని కోరుతున్నా...







# 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దడమే లక్ష్యం

### తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 19 (అక్షర గళం): తెలంగాణలో ప్రతీ పోరాటం భూమి చుట్టూనే జరిగింది.. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం నాడు నాటి సాయుధ రైతాంగ పోరాటం జరిగింది. భూమిని కన్న తల్లిలా మనమంతా భావిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన ఆదివారం శిల్పకళా వేదికలో శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్స్ లు అందజేత కార్యక్రమంలో మాట్లాడారు. ఆయన ఇంకా, ఏమన్నారంటే... భూ యజమానుల హక్కులను కాపాడి, భూ సరిహద్దులను నిర్ణయించే బాధ్యత మీపై పెట్టబోతున్నాం. మీరు తప్పు చేస్తే మీకే కాదు.. ప్రభుత్వానికి కూడా చెడ్డపేరు వస్తుంది. అందుకే ప్రతీ ఒక్కరు బాధ్యతగా పనిచేయండి.

గత ప్రభుత్వంలో తెచ్చిన ధరణి చట్టం కొద్ది మంది దొరలకే చుట్టంగా మారింది. ధరణి భూతాన్ని పెంచి పోషించి భూమిపై ఆధిపత్యాన్ని చెలాయించాలనుకున్న దొరలకు గత ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారు. అధికారంలోకి వచ్చాక ధరణి దరిద్రాన్ని వదిలిస్తామని ఆనాడు మేం మాట ఇచ్చాం. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే ధరణి భూతం నుంచి విముక్తి కల్పించాం. పదేళ్లుగా ఉద్యోగ నియామకాలపై గత పాలకులు నిర్లక్ష్యం వహించారు. ప్రజా ప్రభుత్వంలో ఉద్యోగ నియామక ప్రక్రియను చేపట్టి నిరుద్యోగుల కళ్లల్లో ఆనందం చూస్తున్నాం.

2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దడమే మా లక్ష్యం. ఆ దిశగా ముందుకెళ్లేందుకు మీ సహకారం ఉండాలి. రైతే దేశానికి వెన్నెముక.. అలాంటి రైతుకు అండగా ఉండండి. తెలంగాణ అభివృద్ధిలో మీరు భాగస్వాములు కావాలి.



## కిషన్ రెడ్డి తెచ్చిన ప్రాజెక్టులపై చర్చకు సిద్ధం

### - టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

ఢిల్లీ,అక్టోబర్ 19 (అక్షర గళం): బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ముద్దాయిగా నిరూపించబడ్డారని శిక్ష తప్పదని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఫార్ములా- ఈ కార్ రేసులో కెటిఆర్ తప్పు చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..మూసి సుందరీకరణను బిఆర్ఎస్ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. అభివృద్ధి విష యంలో రాజకీయాలు చేయొద్దు అని సూచించారు. తెలంగాణకు కిషన్ రెడ్డి తెచ్చిన ప్రాజెక్టులపై చర్చకు సిద్ధం అని సవాల్ విసిరారు. కేంద్రం దగ్గర బిసి బిల్లు ఎందుకు పెండింగ్ లో ఉందో చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రయత్నిస్తే బిసి బిల్లు ఆమోదం పొందుతుందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.







## నక్సల్స్ రహిత జిల్లాలకు మహర్దశ: కిషన్ రెడ్డి

హైదరాబాద్, (అక్షర గళం): తమ ప్రభుత్వం చేపట్టిన చర్యలతో పెద్ద ఎత్తున మావోయిస్టులు లొంగిపోతున్నారని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. నక్సల్స్ రహిత జిల్లాలకు మహర్దశ పడుతుందని ఆయన అన్నారు. గత మూడు రోజుల్లోనే మూడు వందల మంది నక్సల్స్ లొంగిపోయారని, అందులో తెలుగువారు ఎక్కువమంది ఉన్నారని ఆయన ఆది వారం అంబర్‌పేటలో జరిగిన కార్యక్రమంలో ప్రసంగిస్తూ అన్నారు. పదేళ్ళ క్రితం దేశంలో 125గా ఉన్న నక్సల్స్ ప్రభావిత జిల్లాలు, ఇప్పుడు 11కు తగ్గాయని అన్నారు. అవి కూడా నక్సల్స్ రహిత జిల్లాలుగా మారుతాయని, వాటికీ మహర్దశ పడుతుందన్నారు. వచ్చే ఏడాది మార్చి నెలాఖరు నాటికి దేశంలో నక్సలిజం పూర్తిగా అంతమొందించాలని కేంద్రం పట్టుదలగా ఉందని ఆయన వివరించారు.

'ఆపరేషన్ కగార్'తో సత్ఫలితాలు వస్తున్నాయని, ఇప్పటికే వందలాది మంది నక్సల్స్ లొంగిపోవడానికి ముందుకు వస్తున్నారని ఆయన తెలిపారు. నక్సల్స్ ముందుకు వచ్చి హింసా మార్గాన్ని వదిలి జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకు రావడాన్ని స్వాగతిస్తున్నానని అన్నారు. హింస ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏమీ సాధించలేరనే సందేశం మరోసారి స్పష్టమైందని ఆయన తెలిపారు. త్వరలోనే దేశంలో నక్సల్స్ రహిత జిల్లాలుగా మాతుతాయని ఆయన చెప్పారు. ఇంతకాలం నక్సలిజం కార ణంగా అనేక జిల్లాలు అభివృద్ధికి నోచుకోలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశమంతా దీపావళి వేడుకలు జరుపుకుంటున్న సమయంలో నక్సల్స్ ప్రభా విత ప్రాంతాలు చీకటినుంచి వెలుగు వైపు అడుగులు పడుతున్నా యని అన్నారు. నక్సల్స్ కారణంగా ఆ ప్రాంతాల్లో రోడ్లు, పాఠశాలలు, ఆసుపత్రుల నిర్మాణానికి కూడా నోచుకోలేదని ఆయన చెప్పారు. నక్సల్స్ రహిత జిల్లాలుగా మారడంతో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నా యని, యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేంద్రం చర్యలు చేపట్టిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.



# బీఆర్ఎస్ కుట్రలను తెలంగాణ సమాజం తిప్పి కొట్టాలి

### - రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర సంస్మరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు



హైదరాబాద్, అక్టోబర్ 19(అక్షర గళం): దేశ సమగ్రతను కాపాడేందుకు ఆనాడు రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర చేశారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తిని కొనసాగిం చేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించు కుంటు న్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర సంస్మరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. రాజీవ్ గాంధీ సద్భా వన అవార్డును సల్మాన్ ఖుర్షీద్ కి అందించిన నిర్వాహకులను అభినందిస్తున్నా... దేశంలో గాంధీ అనే పదం భారత దేశానికి పర్యాయ పదం. గాంధీ కుటుంబం దేశానికి స్ఫూర్తినిచ్చింది. దేశ సమగ్రతను కాపాడేందుకు ఉక్కు మహిళ ఇందిరా గాంధీ ప్రాణాలు అర్పించారు. ఇందిర వారసత్వాన్ని కొనసా గిస్తూ రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలర్పించారు. దేశం కోసం మూడు తరాలు ప్రాణాలర్పించిన చరిత్ర గాంధీ కుటుంబానిదని సీఎం అన్నారు.

గాంధీ కుటుంబంతో సల్మాన్ ఖుర్షీద్ అనుబంధం ఈనాటిది కాదు. మూడు తరాలుగా వారి కుటుంబం గాంధీ కుటుంబంతో కలిసి పనిచేస్తోంది. సల్మాన్ ఖుర్షీద్‌కి రాజీవ్ సద్భావన అవార్డు అందించడం మనందరికీ గర్వకారణం. 18 ఏళ్లకే ఓటు హక్కును కల్పించి దేశ అభివృద్ధిలో యువతను భాగస్వామ్యం చేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ. 21 ఏళ్లకే శాసన సభ్యుడిగా పోటీ చేసే అవకాశం కల్పిస్తూ రాజ్యాంగ సవరణ తీసుకు రావాల్సిన అవసరం ఉంది.

రాజీవ్ స్ఫూర్తితో రాహుల్ గాంధీ దేశ సమగ్రత కోసం భారత్ జోడో యాత్ర చేశారు. రాష్ట్రంలో బీఆరెస్ పార్టీ బీజేపీకి బీ టీమ్‌గా మారింది. గత పార్లమెంట్ ఎన్నికల్లో రహస్య ఒప్పందంతో బీజేపీకి బీఆరెస్ మద్దతు ఇచ్చింది. పార్లమెంట్ ఎన్నికల్లో 21 శాతం బీఆరెస్ ఓట్లు ఎవరికి చేరాయి? రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోనూ అదే చేయాలని కుట్రలు చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లోనూ ఓట్లు చీల్చాలని కుట్ర చేస్తున్నారు. ఈ కుట్రలను తెలంగాణ సమాజం తిప్పి కొట్టాలని సీఎం పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో గన్నులతో బెదిరించి వసూళ్లు!

### - విలేఖర్ల సమావేశంలో బీఆర్ఎస్ నేతలు వివేకానంద, శంభీపూర్ రాజు

హైదరాబాద్, (అక్షర గళం): తెలంగాణను కేసీఆర్ అగ్రగామిగా నిలిపారు. హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతలను కేసీఆర్ కాపాడారు. హైదరాబాద్ నగరంలో ఏడు లక్షల పైచిలుకు ప్రయివేటు ఉద్యోగాలు కల్పించారని అసెంబ్లీ బీఆర్ఎస్ విప్ కె.పి.వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. ఈ మేరకు వారు ఆదివారం తెలంగాణ భవన్‌లో విలేఖర్లతో మాట్లాడారు. ఇంకా, వారెమన్నారంటే..

హైదరాబాద్ నగరంలో మౌలిక వసతులు పెంచాం. కాంగ్రెస్ ప్రభుత్వంలో గన్నులతో బెదిరించి వసూళ్లకు పాల్పడుతున్నారు. కేసీఆర్, కేటిఆర్ హయాంలో హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా గుర్తింపు వచ్చింది. హైదరాబాద్ నగరం తలసరి ఆదాయంలో దేశంలో మొదటి స్థానంలో నిలిచింది. వసూళ్ళ కోసం ముఖ్యమంత్రి, మంత్రులు పోటీ పడుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి వసూళ్లలో టాప్ 1 లో వున్నారు. రేవంత్ రెడ్డి తన చుట్టూ తమ్ముళ్లను, చెంచాలను పెట్టుకున్నారు. కొండా సురేఖ ఉదంతం ఉదాహరణ.

వసూళ్ళల్లో రెండో స్థానంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. వసూళ్లలో మూడో స్థానంలో డిప్యూటీ సీఎం భట్టి ఉన్నారు. మేమేం తక్కువ అని మిగతా మంత్రులు పోటీ పడుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అభ్యర్థిని పోటీ పెట్టకుండా ఎం.ఐ.ఎం కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తుంది. కేసీఆర్ పాలన దేశానికి ఆదర్శం అని అసదుద్దీన్, అక్బరుద్దీన్ ఒవైసీ అన్నారు. ఎం.ఐ.ఎం పార్టీ సిద్ధాంతం ఏంటో తెలియదు.




బీహార్‌లో బీజేపీని గెలిపించే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నారు. రేవంత్ రెడ్డి ఆర్.ఎస్.ఎస్ టిల్లు అని అసదుద్దీన్ అన్నారు. ఆర్.ఎస్.ఎస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎలా మద్దతు ఇస్తున్నారని ముస్లింలు అసదుద్దీన్ ను అడుగుతున్నారు. రేవంత్ రెడ్డి అసదుద్దీన్ కు ఎన్నికల ముందు సైతాన్, ఎన్నికల తర్వాత భగవాన్ లా కనపడుతున్నారు. ఎం.ఐ.ఎం పార్టీ వైఖరిని ముస్లింలు ప్రశ్నిస్తున్నారు.

బోరబండను బంగారు బండగా మాగంటి గోపీనాథ్ మార్చారు. జూబ్లీహిల్స్ ప్రజలు మాగంటి గోపీనాథ్ రుణం తీర్చుకుంటారు.

తెలుగు దినపత్రిక
https://aksharagalam.com
అక్షరగళం
ప్రతి అక్షరం ప్రజల కోసం
తెలంగాణ రౌండప్



# డీసీసీ దరఖాస్తు పత్రాలు అందజేత

**ఆమనగల్లు, అక్టోబర్ 18 (అక్షర గళం):**
డీసీసీ అధ్యక్షుల ఎంపిక కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా డీసీసీ కి ధరకాస్తు చేసుకున్న అభ్యర్థుల పత్రాలను ఆదివారం ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా గాంధీ భవనంలో అందజేశారు. ఆయన వెంట ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భట్టు కిషన్ రెడ్డి, తెల్గమల్ల జగన్, బీచ్య నాయక్, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, పీఏసీఎస్ మెంబర్ వెంకటేష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బాలరాజు తదితరులు ఉన్నారు.



# దీపావళి పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలి

### మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి



**మేడ్చల్ ప్రతినిధి, అక్టోబర్ 19, (అక్షర గళం):** దీపావళి పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. దీపావళి పండగను పురస్కరించుకొని ఆదివారం జిల్లా కలెక్టర్ ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండగ ప్రజల జీవితాల్లో మంచిని తీసుకురావడంతో పాటు వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. దీపావళి పండగ అంటే దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా పండగను జరుపుతామన్నారు. బాణసంచా విషయంలో పిల్లల పట్ల పెద్దలు అప్రమత్తత వహిస్తూ ,దీపావళి రోజున లక్ష్మీ పూజ చేసి ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాలతో పండుగ జరుపుకోవాని కలెక్టర్ శు భాకాంక్షలు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి

# నిరుపేదలపాలిట వరం

### కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 19, (అక్షర గళం):** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదల పాలిటా వరమని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్‌లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద మల్లుల




చంద్ర శేఖర్ పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు సందర్భంగా మరింత వైద్య చికిత్స నిమిత్తం ఆర్థిక స్థోమత లేకపోవడంతో మాజీ ఎమ్మెల్యే ని కలసిన వెంటనే మంజూరు చేపించి లక్ష యాభైవేల రూపాయల ఎల్ఓసి మంజూరు చేపించి అందజేశారు. అనంతరం లబ్దిదారుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కి, సహా మంత్రిలకు కూన శ్రీశైలం గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొంగు నూరి ప్రభాకర్ రెడ్డి, గుబ్బల రమణ, పాటిల్, సతీష్, సదానంద్, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల అభీష్టం మేరకే ఎంపిక

### - రాబర్ట్ బ్రోస్

**ఆమనగల్లు, అక్టోబర్ 19 (అక్షర గళం):** కార్యకర్తల అభీష్టం మేరకే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి ఎంపిక జరుగుతుందని ఏఐసీసీ పరిశీలకులు, తమిళనాడు ఎంపీ రాబర్ట్ బ్రోస్ స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో డీసీసీ జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహా రెడ్డితో కలిసి టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహాలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా




సందర్భంగా రాబర్ట్ బ్రోస్ మాట్లాడుతూ మండల, బ్లాక్, గ్రామస్థాయి కార్యకర్తల అభిప్రా యాల సేకరించి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని ఎంపిక చేస్తామన్నారు. అధిష్టానం ఎవ రిని నియమించినా అందరూ కలసికట్టుగా, ఐక్యం ఉండి పార్టీ అభివృద్ధికి కృషి చేయా లని కోరారు. కలిసిన వారిలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భట్టు కిషన్ రెడ్డి, తెల్గమల్ల జగన్, బీచ్య నాయక్, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, పీఏసీఎస్ మెంబర్ వెంకటేష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బాలరాజు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే పేదలకు ఇళ్లు

### - మాజీ సర్పంచ్ నాయిని నరేందర్

**ఆమనగల్లు, అక్టోబర్ 19 (అక్షర గళం):** కాంగ్రెస్ హయాంలోనే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందుతాయని మాజీ సర్పంచ్ నాయిని నరేందర్ తెలిపారు. ఆదివారం కడ్తాల్ మండలం చల్లంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని వంపుగూడ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. గతంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వమే దళితులకు, పేదలకు భూములు పంపిణీ చేసిందన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పోతుగంటి అశోక్, గ్రామ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, అమర్నాథ్ రెడ్డి మాజీ వార్డు సభ్యులు మాలే జంగయ్య తదితరులు ఉన్నారు.



# మార్కెట్‌లో దీపావళి హంగామా

- ఆమనగల్లులో పండుగ సందడి
- భారీగా పెరిగిన సామగ్రి ధరలు
- అయినా తగ్గని డిమాండ్

**ఆమనగల్లు, అక్టోబర్ 19 (అక్షర గళం):**
ఆమనగల్లులో దీపావళి సందడి మొదలైంది. సంబురాలను అంబరాన్నంటించేలా జరుపుకునేందుకు ప్రతిఒక్కరూ ఉత్సాహం చూపిస్తున్నారు. అందుకోసం తమకు కావాల్సిన వస్తువులను కొనుగోలు చేసేందుకు మార్కెట్ల వైపు పరుగులు పెడుతున్నారు. ఇప్పటికే పట్టణ పురవీధుల్లో దీపావళికి సంబంధించిన సామగ్రి విక్రయాలు మొదలయ్యాయి. ముఖ్యంగా గాంధీ చౌరస్తా, హనుమాన్ దేవాలయం, కూరగాయల మార్కెట్ తదితర ప్రాంతాల్లో పండుగ వాతావరణం కనిపిస్తోంది. బస్టాండ్ వెనకాల షెడ్లలో దీపావళి బాణసంచా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. దీపావళి ఉత్పత్తులకు డిమాండ్ పెరగడంతో అదే స్థాయిలోనూ ధరలు పెరిగాయి.





### భారీగా పెరిగిన ధరలు

గతేడాదితో పోలిస్తే దీపావళికి అవసరమైన సామగ్రి ధరలు భారీగానే పెరిగాయి. పండుగ రోజున ఇళ్లలో వెలిగించుకునే ప్రమిదలు, కొవ్వొత్తుల ధరలు సామాన్యులను బెంబేలెత్తిస్తున్నాయి. మట్టితో తయారు చేసిన ప్రమిదలు వివిధ ఆకృతులకు అనుగుణంగా ధరలు పలుకుతున్నాయి. పండుగకు ఒక రోజే సమయం ఉండటంతో పిల్లలతో పాటు పెద్ద లు టపాసుల కొనుగోలుకు పోటీ పడుతున్నారు.

### ఆన్ లైన్ అమ్మకాలు

పండుగకు కావాల్సిన వస్తువులను ఇంటికి తెప్పించు కునేందుకు ఆన్‌లైన్ వైపే అధికశాతం మంది ఆసక్తి చూపు తున్నారు.

దీపావళి పండుగకు కావాల్సిన వస్తువులను కొనుగోలు చేసేందుకు బయటకు వెళ్లి సమయం కేటాయించలేని వారు, యువత ఎక్కువగా ఆన్ లైన్ వస్తువులను కొనుగోలు చేస్తున్నారు. వివిధ కంపెనీలు తమ ఉత్పత్తులను విక్రయించేందుకు రకరకాల ఆఫర్లతో ముందుకు వస్తున్నాయి. ముఖ్యంగా స్టీల్, ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్ పరికరాలకు సంబంధించిన దీపాలు, ప్రమిదలు ఆన్ లైన్ విక్రయానికి పెట్టారు. ఆయా కంపెనీలు ఆన్‌లైన్‌లో దీపావళికి సంబంధించిన సామగ్రిని 20 30 శాతం ఆఫర్లతో అందిస్తూ వినియోగదారులను ఆకట్టుకుంటున్నాయి.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన డిసిసిబి డైరెక్టర్ వెంకటేష్ గుప్తా

### - రూ. 5000/- ఆర్థిక సహాయం అందజేత

**ఆమనగల్లు, అక్టోబర్ 19 (అక్షర గళం):** కడ్తాల్ మండలంలోని ముద్విన్, ఎక్వాయిపల్లి, రాంనుంతల గ్రామంలో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను సోమవారం డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా పలువురు నాయకులతో కలిసి పరామర్శించారు. మాజీ పిఎసిఎస్ చైర్మన్, మాజీ సర్పంచ్, మాజీ వైస్ ఎంపీపీ భాస్కర్ రెడ్డి భార్య నిర్మలమ్మ మృతి చెందారు. ఆమె కుమారుడు రాఘవరెడ్డిని పరామర్శించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. అదేవిధంగా ఎక్వాయిపల్లి గ్రామానికి చెందిన ఐకెపి కార్యాలయంలో ఎం.బి.కె గా పని చేస్తున్న ఈర్లపల్లి మల్లేష్ మృతి చెందారు. రాంనుంతల మాజీ సర్పంచ్ శ్రీను నాయక్ మేనమామ పీ. పిక్య నాయక్ మృతి చెందారు. వారి మృతదేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మల్లేష్ భార్య వెంకటమ్మను వెంకటేష్ గుప్తా పరామర్శించి రూ. 5000/- ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా మహేష్ యాదవ్ రూ. ఐదువేల ఆర్థిక సాయం అందజేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ జోగు వీరయ్య, మాజీ



ఎంపీటీసీ లచ్చి రామ్ నాయక్, మాజీ సర్పంచులు యాదయ్య, శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ లు వినోద్, ముత్యాలు, మాజీ వార్డు మెంబర్లు మహేష్, భిక్షపతి, సింగల్ విండో డైరెక్టర్ వెంకటయ్య, పొట్టి శ్రీను, జంగయ్య, పోతుగారి మహేష్, సిద్దిగారి సురేష్, జంగయ్య, పాండు, పెద్దపంతు, చిన్న పంతు, హందా, జగన్నాయక్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్

### - మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

### - సొంత గూటికి చేరిన సురమల్ల సత్తయ్య

**ఆమనగల్లు, అక్టోబర్ 19 (అక్షర గళం):** ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిందని మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ అన్నారు. గత కొన్ని రోజులుగా పార్టీకి దూరంగా ఉన్న నాగిళ్ళ మాజీ సురమల్ల సత్తయ్య ఆదివారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి కెటీఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి జైపాల్ యాదవ్ మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని ఎన్నికల్లో చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించిందన్నారు. పెన్షన్లను రూ. 4వేలకు పెంచకపోవడం, ఆడపిల్ల వివాహానికి తులం బంగారం అందజేయకపోవడం, పూర్తి స్థాయిలో రూ. 2 లక్షల రుణమాఫీన అమలు చేయకపోవడంపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బతుకమ్మ పండుగకు మహిళలకు చీరెలు అందించి గౌరవిస్తే.. కాంగ్రెస్ ఆ ప్రక్రియను నిలిపి వేసి





కించపరిచిందన్నారు. కాంగ్రెస్ పాలనతో విసుగు చెందిన ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ వైపు చూస్తున్నారన్నారు. రాబోయే అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ కు భంగ పాటు తప్పదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాడ్గుల మాజీ జడ్పిటిసి పగడాల రవి, మాజీ సర్పంచ్ బండ నర్సింహ, మాజీ మార్కెట్ డైరెక్టర్ సురమల్ల సుభాష్ నాయకులు ఉడుతల చలమంద గౌడ్, నాగిళ్ల మహేష్, బరిగల రాములు, బిఆర్ఎస్ పార్టీ మాడుగుల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బన్నె వరుణ్, నాగిళ్ల బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ సురమల చెన్నయ్య, హనుమండ్ల మహేష్, ఉద్యమ నాయకుడు వడ్డేమోని యాదయ్య, కలకొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

### - పాపిశెట్టి రాము

### - ఆలయాలకు పూజా సామాగ్రి పంపిణీ

**అమనగల్లు, అక్టోబర్ 19 (అక్షర గళం):**
దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని ప్రముఖ సంఘ సేవకుడు పాపిశెట్టి రాము అన్నారు. దాన ధర్మ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అమనగల్లు మండల పరిధిలోని ఆలయాలకు కార్తీక మాసంలో దీపారాధన, ఇతర పూజలకు అవసరమైన కిట్లను ఆదివారం ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేవాల యాలను సందర్శించడానికి కొంత సమయాన్ని కేటాయించాలని, తద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని గుర్తుచేశారు. దాన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ సేవలను ఆయన కొనియాడారు. కార్యక్రమంలో శృతిలయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చిత్తరంజన్ దాస్, శ్రీను నాయక్, పూసల భాస్కర్, యాదయ్య, దుబ్బ యాదయ్య, దేరంగుల భుజంగం, సిరమోని రమేష్, బాణావత్ లక్ష్మీపతి మరియు ఆయా ఆలయాల పూజారులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్

**వెల్దండ అక్టోబర్ 19 (అక్షర గళం):** సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ పుట్టినరోజు సందర్భంగా తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఆదివారం సింగల్ విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్ దర్శించుకొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ తెలిపారు.

# బీసీ జేఏసీ సోషల్ మీడియా మండల ఇన్చార్జిగా యాదగిరి

**ఆమనగల్లు, అక్టోబర్ 19 (అక్షర గళం):**
తలకొండపల్లి మండలం బిసి జేఏసీ సోషల్ మీడియా ఇన్చార్జిగా మండల కేంద్రానికి చెందిన బోల్ల యాదగిరి ఏకగ్రీవంగా నియమించారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీసీ జేఏసీ సమావేశంలో మండల బిసి జేఏసీ నూతన కమిటీని ఎనుకున్నారు. రాబోయే రోజుల్లో బీసీలకు న్యాయం జరిగేలా 42 శాతం రిజర్వేషన్ సాధించేలా తగిన కృషి చేస్తానని తనపై నమ్మకం ఉంచి మండల సోషల్ మీడియా ఇన్చార్జిగా నియమించిన మండల బీసీ జేఏసీ నాయకులకు యాదగిరి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక బిసి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పరామర్శ

**ఆమనగల్లు, అక్టోబర్ 19 (అక్షర గళం):**
కడ్తాల్ మండల పరిధిలోని చల్లంపల్లి గ్రామానికి చెందిన తాండ్ర చంద్రయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం మృతుడు చంద్రయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి



తెలిపి మనోధైర్యం కల్పించారు. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పోతుగంటి అశోక్, మాజీ సర్పంచ్ నాయిని నరేందర్, గ్రామ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, అమర్నాథ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పరామర్శ, ఆర్థిక సహాయం


**ఆమనగల్లు, అక్టోబర్ 19 (అక్షర గళం):** కడ్తాల్ పట్టణ కేంద్రానికి చెందిన చిన్న గౌడ్ కొన్ని రోజుల క్రితం జరిగిన చెన్నకేశవ స్వామి రథోత్సవం కార్యక్రమంలో



గాయపాలయ్యాడు. ఈ మేరకు సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి ఆదివారం చిన్న గౌడ్‌ను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. తనవంతు సహాయంగా 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అధైర్య పడొద్దు అండగా ఉంటానని భరోసా కల్పించారు.

# ఆర్థిక సహాయం

**ఆమనగల్లు, అక్టోబర్ 19 (అక్షర గళం):** కడ్తాల్ మండల పరిధిలోని ఎక్వాయి పల్లి గ్రామానికీ చెందిన ఈర్లపల్లి మల్లేష్ శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జెనిగల మహేష్ యాదవ్ ఆదివారం మృతుడి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మల్లేష్



కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యం కల్పించారు. తనవంతు సహాయంగా 5 వేల రూపాయలను అందజేశారు. అధైర్య పడొద్దు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట జోగు వీరయ్య, ముత్యాలు, బిక్షపతి, నవీన్, జంగయ్య, చెన్నయ్య తదితరులు ఉన్నారు.







# రాష్ట్రీయ స్వయంసేవక్ సంగ్ శతజయంతి ఉత్సవాలు

## కల్వకుర్తిలో ఘనంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంగ్ శతాబ్ది ఉత్సవాలు!

**కల్వకుర్తి, అక్టోబర్ 19(అక్షరగళం):** రాష్ట్రీయ స్వయంసేవక్ సంగ్ శతాబ్ది ఉత్సవాలను కల్వకుర్తి ఆర్ఎస్ఎస్ శ్రేణులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల ఆవరణ నుండి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సుమారు 5 కిలోమీటర్ల వరకు పత సంచాలన్ కార్యక్రమాన్ని చేపట్టారు. దారి పొడుగునా ఆర్ఎస్ఎస్ కార్యకర్తలకు ప్రజలు పూలతో ఘన స్వాగతం పలికారు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు. ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కల్వకుర్తి పట్టణ పురవీధుల గుండా సుమారు 300ల మంది గణవేశ్‌తో 200ల మంది సాధారణ వేష స్వయం సేవకులు పద సంచాలన్ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ పద సంచాలన్ పట్టణంలోని పాలమూరు చౌరస్తా హైదరాబాద్ చౌరస్తా మార్కెట్ యార్డ్ బొక్కల కుంట హనుమాన్ నగర్ ఎల్లికల్ రోడ్డు రావిచెట్టు శివాజీ చౌక్ గుండా తిరిగి ప్రభుత్వ కళాశాలకు చేరుకున్నారు.

అనంతరం స్వయం సేవక్ సంగ్ నాయకులు మాట్లాడుతూ 100 సంవత్సరాల క్రితం డాక్టర్ హెగ్డేవార్ ఈ సంస్థను ప్రారంభించారని ఆర్ఎస్ఎస్ ఉద్దేశాలను వివరించారు.

ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా హిందూ బంధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పద సంచాలన్ కార్యక్రమానికి పోలీసులు భారీ బందోబస్తు నడుమ కొనసాగింది.









# కార్మికుల హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి : సీఐటీయూ

**కీసర, అక్టోబర్ 19,(అక్షర గళం):**
కార్మికుల హక్కుల పరిరక్షణకు సీఐటీయూ నిరంతరం కృషి చేస్తోందని రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జి.శ్రీనివాసులు పేర్కొన్నారు.కీసర మండలం సీఐటీయూ తొలి మహాసభలు దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని ప్రజా సాయి గార్డెన్ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం బంగారు నర్సింగ్ రావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాన అతిథిగా జి.శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ...మున్సిపల్, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులు చాలి చాలని జీతాలతో కుటుంబాలను పోషిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన వేతన సవరణలు, పిఎఫ్, ఈఎస్ఐ అమలులో విఫలమైందని విమర్శించారు.

కార్మికుల ఐక్యతే మార్గమని, సీఐటీయూ కార్మి కుల పక్షాన నిలిచి హక్కుల సాధనకు నిరంతరం పోరాడు తుందని చెప్పారు. మేడ్చల్ జిల్లా సీఐటీయూ మహాసభలు ఈ నెల 25, 26న చర్లపల్లి లోని సిఐఏ హాల్ లో జరుగుతవి, మొదటి రోజు ఏ ఎస్ రావు నగర్ నుండి ఈసీఐఎల్ చౌరస్తా వరకు కార్మికులతో భారీ ర్యాలీ అనంతరం బహిరంగ సభ ఉంటుంది కావున కార్మికుల పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.

అనంతరం ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షుడు కె.వెంకట్ మాట్లాడుతూ.. వికలాంగుల హక్కుల పోరాట సమితి తరపున కార్మికులకు పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. కార్మికుల సమస్యలు, వికలాంగుల సమస్యలు రెండూ సామాజిక న్యాయం కోసం సాగుతున్న పోరాటంలో భాగమని, ఒక వర్గం బలహీనమైతే, మరొక వర్గం కూడా ప్రభావితమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం కార్మిక,వికలాంగ సంక్షేమ పథకాలను నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. మహాసభల సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు.తదనంతరం ఐద్వా మేడ్చల్ జిల్లా నాయకులు ఎం.వినోద మాట్లాడుతూ.. మహిళా కార్మికుల



హక్కుల పరిరక్షణ కోసం ఐద్వా ఎల్లప్పుడూ ముందుంటుంది. లింగ వివక్ష, వేతన అసమానత, పనిస్థల వేధింపులు వంటి సమస్యల పరిష్కారంలో సీఐటీయూ చేస్తున్న పోరాటాలకు ఐద్వా సంపూర్ణ మద్దతు ఇస్తుంది అన్నారు.

మహిళా, పురుష కార్మికులు ఏకతాటిపైకి వస్తేనే అసలు మార్పు సాధ్యమవుతుందని ఆమె పిలుపునిచ్చారు.మహాసభల్లో లేబర్ కోడ్స్ వ్యతిరేకంగా ఉద్యమాలను బలోపేతం చేయాలని తీర్మానం చేశారు. స్థానిక సమస్యల పరిష్కారానికి, కార్మికుల భద్రతా చర్యల అమలుకు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### కన్వీనర్‌గా బంగారు నర్సింగ్ రావు

23మంది సభ్యులతో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. బంగారు నర్సింగ రావు ను కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది. సమన్వయ కమిటీ సభ్యులుగా.. చింతకింది అశోక్,గడ్డం వెంకటేష్,ముక్కెర కృష్ణ కందపల్లి అశ్విని,మోత్కుపల్లి రాములమ్మ కట్ట జంగయ్య,ఎన్. స్వామి, జాన్ మోషా పంబాల లలిత మోహన్ రోశప్ప బి వెంకట్ బి వెంకటేష్ రాణి నీరజ జయమ్మ,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జనహృదయనేత కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ జన్మదిన వేడుకలు

**వెల్దండ, అక్టోబర్ 19 (అక్షరగళం):** వెల్దండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ యువ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ నాయకులు అభిమానులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు కార్యకర్తలు కేక్ ఒకరికొకరు తినిపించుకొని యూత్ నాయకులు అభిమానులకు పార్టీ నాయకులకు కేక్ పంచిపెట్టారు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు చేశారు అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్ల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కొయ్యల పుల్లయ్య ఎండి రషీద్ గుద్దేటి కిష్టాల్ పురుషోత్తం చారి సత్తూరి ప్రసాద్ కార్డ్ రామ్ నాయక్ గోపాల్ మారేపల్లి శ్రీను రేవెల్లి రాజు దాసరి మహేష్ ఈదులపల్లి రాజు గంగ పోగు ఆంజనేయులు



ఈదులపల్లి ఆనంద్ చంద్రశేఖర్ మట్ట భరత్ గౌడ్ మట్ట శివ పుట్ట శివ ఎండి సమీర్ ఎండి ఖాదర్ పర్వతాలు కుమార్



శ్రీకాంత్ మల్లేష్ వెంకటేష్ జంగిలి ఆనంద్ గోరేటి భరత్ బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా తహసిల్దార్ సుచరితను యధావిధిగా కొనసాగించాలి

### సమాచార హక్కు సాధన సమితి జిల్లా కన్వీనర్ తాడూరి గగన్ కుమార్

**కాప్రా, అక్టోబర్ 19, (అక్షర గళం):**
కాప్రా తహసిల్దార్ సుచరితను బదిలీ చేయ కుండా ఇక్కడే యధావిధిగా కొనసాగించాలని సమాచార హక్కు సాధన సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కన్వీనర్ తాడూరి గగన్ కుమార్ కోరారు. ఈ మేరకు ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్లు కోరారు. కాప్రా, జవహర్ నగర్ పరిధిలో ఎన్నో ప్రభుత్వ భూములు ఉన్నాయని తెలిపారు. ఇక్కడి ప్రభుత్వ భూముల పరిరక్షణకు తహసిల్దార్‌గా సుచరిత సమర్థవంతంగా చర్యలు తీసుకున్నారని అన్నారు. కాప్రా, జవహర్ నగర్ ప్రభుత్వ భూములలో వెలుస్తున్న అక్రమ కట్టడాలపై ఉక్కు పాదం మోపుతూ భూకబ్జాదారు గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన అధికారిని బదిలీ చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. మండల పరిధిలో ప్రభుత్వ భూములు గుర్తిస్తూ కబ్జా దారుల నుండి విముక్తి కలిగిస్తూ ప్రభుత్వ సూచిక బోర్డులు ఏర్పాటు చేసి కంచవేస్తూ ముందుకు సాగుతున్న క్రమంలో బదిలీ చేయడం ఏమిటన్నారు. మండలంలో ఇలాంటి అధికారులు




ఉంటేనే భూకబ్జాదారుల ఆటలు సాగకుండా ప్రభుత్వ భూములు కాపాడబడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విషయంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ స్పందిస్తూ సుచరితను కాప్రా తహసిల్దార్‌గా కొనసాగించాలని ఆయన కోరారు.

# దమ్మాయిగూడ మున్సిపల్ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

### దమ్మాయిగూడ మున్సిపల్ 4వ వార్డు మాజీ కౌన్సిలర్ మంగళపురి వెంకటేష్

**కీసర, అక్టోబర్ 19,(అక్షర గళం):** దీపావళి పండుగ వెలుగుల పండుగగా అందరికీ ఆనందం కలిగిస్తుందని,అయితే సురక్షితతను మరిచిపోవద్దని దమ్మాయిగూడ మున్సిపల్ 4వ వార్డు మాజీ కౌన్సిలర్ మంగళపురి వెంకటేష్ సూచించారు. ఆదివారం అక్షరగళం విలేకరితో మాట్లాడుతూ...

పటాకులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు తప్పనిసరి అని,పిల్లలను పెద్దవారు పర్యవేక్షించాలని తెలిపారు. సింథటిక్ దుస్తులు కాకుండా కాటన్ దుస్తులు ధరించాలన్నారు.సగం కాలిన టపాసులను తాకరాదని,టపాసులు ఖాళీ ప్రదేశంలోనే కాల్చాలని సూచించారు.ప్రతి ఇంట్లో నీటి బకెట్ లేదా అగ్నిమాపక పరికరం సిద్ధంగా ఉంచితే మంచిదని చెప్పారు. జాగ్రత్తలు పాటిస్తే దీపావళి మరింత సురక్షితంగా, ఆనందంగా ఉంటుందని మాజి కౌన్సిలర్ తెలిపారు.



అక్షరగళం

సోమవారం 20, అక్టోబర్ 2025





# ఘనంగా మల్లికార్జున యాదవ సదర్ సమ్మేళనం

## సదర్ సమ్మేళనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్..

**కల్వకుర్తి, అక్టోబర్ 19(అక్షరగళం):** తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో ఆదివారం మల్లికార్జున యాదవ






సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ సమ్మేళన కార్యక్రమానికి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై సమ్మేళనంలో గుమ్మడికాయ కొట్టి దున్నపోతులకు ప్రత్యేక పూజలు నిర్వహించి సదర్ ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా యాదవ సోదరులు నాయకులు గ్రామ ప్రజలతో కలిసి సదర్ సమ్మేళన ఊరేగింపులో పాల్గొన్నారు. సదర్ సమ్మేళనం చుక్కాపూర్ లో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ సమ్మేళన అబ్బురపరిచింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గ్రామం మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ దాసరి నారాయణ ఆమనగల్ బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు డాక్టర్ పత్యా నాయక్ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్ కడ్తాల్ మాజీ సర్పంచ్ ఎల్.ఎన్.రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ వెంకటేష్ యాదయ్య రమేష్ నాయక్ గ్రామ పెద్దలు యాదవ సోదరులు సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.



# 'దీపావళి' సందడి'

**ఆమనగల్లు, అక్టోబర్ 19 (అక్షర గళం):**

చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపావళి పండుగను జరుపుకుంటారు. కాగా మండల ప్రజలు సోమవారం దీపావళి సంబురాలను ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ఆమనగల్లు పట్టణంలోని పూల దుకాణాల వద్ద ప్రజలు చామంతి, బంతి, కనకాంబరాలు, కాకడాలు, లిల్లీపూల దండలు, విడిపూలు కొనుగోలు చేస్తూ కనిపించారు. షాపుల నిర్వాహకులు ప్రత్యేకంగా గజమాలలు కూడా కట్టి సిద్ధంగా ఉంచారు. పలువురు ప్రమిదలను కొనుగోలు



చేశారు. భక్తులు భక్తి శ్రద్దలతో తమ ఇళ్లలో ధనలక్ష్మి అమ్మవారి, కేదారేశ్వర స్వామివారి వ్రతాలను ఆచరించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. బాణసంచా కాల్చేందుకు సిద్ధమయ్యారు.



## మల్లికార్జున యాదవ సదర్ సమ్మేళనలో పాల్గొన్న తలకోనపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి

**కల్వకుర్తి, అక్టోబర్ 19(అక్షరగళం):** తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామంలో ఆదివారం రాత్రి మల్లికార్జున యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ సమ్మేళన కార్యక్రమంలో తలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో డోకూరి ప్రభాకర్ రెడ్డి కి తలపాగ చుట్టి యాదవులతో కలిసి ఉత్సాహంగా సమ్మేళనంలో ప్రత్యేక ఆకర్షితులయ్యారు.






## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నారాయణ రెడ్డి

**ఆమనగల్లు, అక్టోబర్ 19 (అక్షర గళం):** కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, సురక్షితంగా దీపావళి పండుగను జరుపుకోవాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అదివారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. "మీ జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని, వెలుగు పండుగ అందరికీ సుఖశాంతులను తీసుకురావాలని కోరుకుంటున్నాను. వాతావరణ కాలుష్యం, శబ్ధ కాలుష్యం తక్కువగా ఉత్పత్తి చేసే టపాసులు మాత్రమే కాల్చి, నూనే దీపాలు వెలిగించి పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలి" అని ఎమ్మెల్యే నారాయణ రెడ్డి సూచించారు. అగ్నిమాపక శాఖ సూచించిన నిబంధనలను పాటించి, జాగ్రత్తలు తీసుకుంటూ దీపావళి పండుగను కుటుంబ సభ్యులతో కలిసి సురక్షితంగా జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**వెల్దండ, అక్టోబర్ 19 (అక్షర గళం):** వెల్దండ మండల పరిధిలోని చెర్కూర్ గ్రామానికి చెందిన బిక్షపతి మాతృమూర్తి శంకరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు అదే గ్రామానికి చెందిన గాజుల విరభద్రయ్య కొడుకు మహేష్ బిల్డింగ్ పై నుంచి జారి కిందపడి మృతి చెందారు విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి వాళ్ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు వాళ్ల కుటుంబాలను పరామర్శించి



అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,మాజీ సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్ చెర్కూర్ మాజీ ఎంపీటీసీ భీమయ్య గౌడ్ వెల్దండ మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్ మాజీ ఉప సర్పంచ్ నర్సింహా, బచ్చలకూర శ్రీను, మైసయ్య, సత్యం, గొడుగు యాదయ్య,కొండల్ యాదవ్, వెంకటయ్య,ఆలీ జంగిలి ఆనంద్ గాండ్ల జంగయ్య, చర్కా కొండల్, రామచంద్రయ్య బర్కం గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## జనం మెచ్చిన జననేతకు జన్మదిన శుభాకాంక్షలు

### శుభాకాంక్షలు తెలిపిన నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**కీసర, అక్టోబర్ 19,(అక్షర గళం):** మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ గారి జన్మదిన వేడుకలు పురస్కరించుకొని ఆదివారం నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్





పరిధిలోని దేవి కన్వెన్షన్ హల్ లో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ కు పుష్పగుచం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్,మాజీ కౌన్సిలర్లు మాదిరెడ్డి వెంకటరెడ్డి,పంగ హరిబాబు,సుర్వి శ్రీనివాస్ గౌడ్, అన్నం రాజు సుమిత్ర సురేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిళ్ళ కృష్ణ యాదవ్,మాదిరెడ్డి రాజిరెడ్డి,మామిడాల సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం షాపులకు దరకాస్తు పొడుగుంపు..

**కల్వకుర్తి, అక్టోబర్ 19(అక్షరగళం):** మద్యం షాపుకు దరకాస్థులు చేసుకునే ఉత్సాహకులు బిసి బంద్ బ్యాంకుల బంద్‌తో రాలేకపోయామని చేస్తున్న విజ్ఞప్తి మేరకు దరకాస్థులు స్వీకరించడానికి గడువు పెంచుతున్నట్లు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైస్ కమిషనర్ పేర్కొన్నట్లు కల్వకుర్తి ఎక్సైస్ సిఐ జె.వెంకట్ రెడ్డి ఆదివారం మీడియా కు తెలిపారు. ఈ నెల 23న కలెక్టర్ ల సమక్షంలో జరగవలసిన మద్యం షాపుల డ్రా ను వాయిదా వేస్తున్నట్లు ఎక్సైస్ కమీషనర్ సి. హరి కిరణ్ తెలిపారని చెప్పారు.

ఈ నెల 23వరకు మద్యం షాపులకు దరకాస్థులను స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. ఈ నెల 27వ తేదీనా మద్యం షాపులకు డ్రాలు తియ్యనున్నట్లు పేర్కొన్నారు.




# సందేశాత్మక రచనలు, ఆట, పాటలతోనే సమాజం జాగృతం

- సామాజిక రుగ్మతలపై ప్రభాత భేరి మోగించాలి
- కవులు, కళాకారులు, సాహితీవేత్తలు తమ సృజనకు పదునుపెట్టాలి
- ప్రభాత భేరిలో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, (అక్షర గళం):** సందేశాత్మక రచనలు, ఆట, పాటలతో సమాజం జాగృతమవుతుందని, కవులు, కళాకారులు, సాహితీవేత్తలు సామాజిక రుగ్మతలపై ప్రభాత భేరి మోగించాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. సమాజంలో రుగ్మతలకు విరుగుడుగా సాహిత్యం, కళారూపాల ద్వారా చైతన్యం పెంపొందించే లక్ష్యంతో ఆదివారం రవీంద్రభారతీలో భాషా, సాంస్కృతిక శాఖ, సాంస్కృతిక సారధి ఆద్వర్యంలో ప్రభాత భేరి – తెలంగాణ సామాజిక చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ ఆనాటి సాంఘీక దురాచారాల మాదిరిగానే, నేటి ఆధునిక పోకడల మాటున కొత్త సామాజిక రుగ్మతలు సమాజాన్ని పట్టిపీడిస్తున్నాయని, కుటుంబ వ్యవస్థ విచ్చినమవుతుందని, ఆస్తి తగాదాలు, ఈర్శ్య ద్వేషాల కారణంగా కుటుంబ సభ్యులనే అంతమొందిచడం, మానవతా విలువలు లోపించడం, పెండ్లిలు, పేరంటాలకు అనవసరపు ఖర్చులు, కార్పోరేట్ విద్య, వైద్యంతో ఆర్థిక భారం, సెల్ ఫోన్లకు బానిసలు కావడం, సోషల్ మీడియాలో మునిగి విలువైన సమయాన్ని వృథా చేసుకోవడం, మాదక ద్రవ్యాలు, ఆన్ లైన్ గేమ్స్, బెట్టింగులకు బానిసలై ఆర్థికంగా నష్టపోవడం, ఆత్మ హత్యలకు పాల్పడటం వంటివి ఆధునిక సమాజానికి అత్యంత ప్రమాదకరమైన సంకేతమని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజలను చైతన్య పర్చిన ఘనత సాహితీవేత్తలు, కవులు, కళాకారులదేనన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా సమాజహితానికి కొత్త దారులు దారి చూపేలా తమ సృజనకు పదునుపెట్టాలని సూచించారు. సమాజంలో మార్పు కోసం, గతి తప్పిన జీవన విధానాన్ని గాడిన పెట్టేందుకు కవులు, కళాకారులు, సాహితీవేత్తలు చైతన్యాన్ని, సరైన మార్గదర్శకత్వాన్ని, దశదిశను చూపాల్సిన సమయం ఆసన్నమైందని దిశానిర్దేశం చేశారు.

వినూత్నమైన రచనలతో, విభిన్నమైన ప్రదర్శనలతో ఇలాంటి సామాజిక రుగ్మతలపై ఒక కొత్త పోరాటం ప్రారంభించాలని, ప్రభాత భేరి మోగించి, ప్రజలను కార్యోన్ముఖులను చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ కళలు, సంస్కృతి, సాహిత్యం, కళా ప్రదర్శనల (ఆట, పాట, నాటికలు, విధి నాటకాలు, బుర్రకథ, బ్రీత్ లెస్, ఫ్లాష్ మాప్, ధూమ్ ధామ్, వంటి భిన్న కళా రూపాలు ద్వారా నేటి రుగ్మతలపై పోరాడాలి,




ప్రజలను ఆలోచింపజేయాలని కోరారు. అవి సమాజ రుగ్మతలపై చర్చకు దారీ తీయాలి, ప్రజల్లో చర్చ జరగాలి, తద్వారా సమాజంలో మార్పు రావాలని అప్పుడే తెలంగాణ భారతదేశానికి మార్గదర్శకంగా నిలుస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ కోదండరాం, తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ వెన్నెల గద్దర్, సంగీత నాటక అకాడమీ చైర్ పర్సన్ అలేఖ్య పుంజాలా, ప్రముఖ దర్శకులు నర్సింగరావు, ప్రసిద్ధ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, ప్రజా కవి జయరాజ్, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, సాహిత్య అకాడమీ సంచాలకులు నమోజు బాలాచారి, సాంస్కృతిక సలహా మండలి సభ్యులు కవి యాకుబ్, పల్లె నర్సింహా, నెర్నాల కిషోర్, అంతడపుల నాగరాజు తదితరులు హాజరయ్యారు.

## హతీరామ్ బాబా స్ఫూర్తి కొనసాగించాలి

- ఎంపీ ఈటల రాజేందర్

**తిరుమల, (అక్షర గళం):** తిరుమలలో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని ఎంపీ ఈటల రాజేందర్ ఆదివారం దర్శించుకున్నారు. ఆ తరువాత మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్,



తెలంగాణ డిప్యూటీ స్పీకర్ రామచంద్ర నాయక్, పార్లమెంట్ మాజీ సభ్యులు సీతారాం నాయక్ లతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈటల ఏమన్నారంటే...

వెంకటేశ్వర స్వామి పరమ భక్తులు హాథిరాం బాబా. ఇప్పుడు కోట్ల మంది భక్తులు ఇక్కడికి వస్తున్నారు కానీ అప్పట్లో వెంకటేశ్వర స్వామి సంరక్షకులుగా స్వామివారిని కాపాడుకున్న మహనీయుడుహాథిరాం బాబా. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా బాబా ఉన్నత స్థాయిలో ఉండాలని వేల ఎకరాలు స్వయంగా భగవానుడు వెంకటేశ్వర స్వామి ఇచ్చారు. ఈ చరిత్రను మనం గుర్తు చేసుకోవాలి. దేశమంతా ఒకటే భాష, ఒకటే సంస్కృతి, ఒకే పద్ధతి ఉన్న జాతి లంబాడా జాతి. హతీరామ్ బాబా అందించిన స్ఫూర్తి కొనసాగించాలి. పార్టీలు, జెండాలు, రాజకీయాలకు అతీతంగా ఈ కృషి జరగాలి. హతీరామ్ బాబా ట్రస్ట్ ను ఈ జాతికే అందించాలి. తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్టులో కూడా ఈ జాతి వారికి సముచిత స్థానం కల్పించాలి.

PUBLISHED BY G.KALPANA AND PRINTED AT YAGNA PRINTERS AND PUBLICATIONS, H.NO 18-105/4, OPP HANUMANPET, MALKAJGIRI(M)MEDCHAL- 500047, MEDCHAL MALKAJGIRI DISTRICT,TELANGANA PUBLISHED FROM H.NO02-66/254,MALLAREDDY NAGAR PHASE 1, GAJULARAMARAM, QUTHBULLAPUR, MEDCHAL-500055, DISTRICT MALKAJGIRI ,TELANGANA, EDITOR : G.DAYAKAR REDDY , RNI :TELTEL/2022/83927, PHONE NUMBER 9908293393,040- 45046154